నెల్లూరు విజయమహల్
FROM 10–6–67
"SHENANDOAH"
Wild West War Picture
James Stewert Acted.
Colour.

జమీన్ రైతు
స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు
సంపుటి 39 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 23

రైతులందరు కొంటున్నారు -
మీరింకా కొనలేదా!
"నవమణి"
మోటార్లు —పంపులు
అతి తక్కువ ధరలు - వని అవరి
మితము - ఫిట్టింగ్ ఏర్పాటు
చేయబడుచుండి.
మూర్తి ఏజన్సీస్
67, ట్రంకురోడ్డు (పొగతోట)
నెల్లూరు.

*** లాటరీలు, వాకౌట్లు, రచ్చలు రావిళ్లతో ***

# సరభసంగాసాగిన జి. ప. సమావేశం

## స్థాయిసంఘాల ఎన్నికలలో 8 ఛేర్మెన్ వర్గానికి, 7 ఆనంవర్గానికి–

## జనసంఘం ఆనంవాళ్లవర్గాన్ని అనుసరించింది; స్వతంత్రపార్టీ చీలింది;

## కమ్యూనిస్టు సభ్యులు ఛేర్మెన్ పక్షంగా గట్టిగా నిలచారు

### ఒక్క ఓటు మెజారిటీతో గండం తప్పించుకున్నారు శ్రీ చంద్రశేఖరరెడ్డి

జనరల్ ఎన్నికల తర్వాత జిల్లాపరిషత్తు స్థాయిసంఘాలలో ఏర్పడిన ఖాళీలను భర్తీ చేయుటకు 2 తేది జరిగిన సమావేశం రచ్చలు రావిళ్లతో, లాటరీలతో, వాకౌట్లతో రభసంగా సాగింది. ఆనంవారి వర్గానికి చెందిన సభ్యులు విజృంభించారు; క్రమశిక్షణ గిమశిక్షణ, సభా సాంప్రదాయం గింప్రదాయం అన్నిటినీ తుంగలో త్రొక్కి ఒక్కుమ్మడిగా ఛేర్మెన్‌ను ముట్టడించారు. ఆస్కార్లోనే చదువుకున్నవాడు కాబట్టి చంద్రశేఖరరెడ్డిగారు కూడా ఏమీ తీసిపోయి నట్లులేదు– రూల్సుగీల్సు, ఔచిత్యం గివచిత్యం అన్నీ వదిలేసి, మొండిగా బండగా బిరుసుగా ఢీకొని బయటపడ్డారు. 15-స్థానాలకు ఎన్నిక జరిగితే 8 స్థానాలు ఛేర్మెన్ వర్గానికి, 7 స్థానాలు ఆనంవారి వర్గానికి వచ్చాయి.

సమావేశానికి మునిసిపల్ శాసనసభ్యులు శ్రీ చెంచురామానాయుడు, కలెక్టరు శ్రీ మురళీధరరావుగారలు కూడా హాజరైనారు. శ్రీ పి. సి. సుబ్బారెడ్డి, శ్రీ లింగారెడ్డి రామకృష్ణారెడ్డి, శ్రీమతి పి. జయలక్ష్మిగారలు హాజరుకాలేదు. తక్కిన 49 మంది హాజరయ్యారు. కలెక్టరుతో కలిపి జి. ప. సభ్యులసంఖ్య 53. 47 మంది సభ్యులతో ప్రారంభమైన సమావేశం 49 మందితో పరిసమాప్తమైంది. ఛేర్మెన్ వర్గానికి చెందిన ఇద్దరు సభ్యులు ఆలస్యంగా వచ్చి కలసుకున్నారు. కలెక్టరుగారు ఓటు చేయలేదు.

ఇద్దరుసభ్యులు ఈ ఎన్నికల కొరకుగా హుటాహుటి ఢిల్లీనుండి దూకారు. ఊటీ ప్రాంతంలో కాలోలు దలవలారగిస్తుండిన ఇంకోసభ్యుడు ఈ ఎన్నిక కావంకొరకు రప్పించబడినాడు. తిరుపతిలో కూతురుకు పెండ్లిచేసి, ఆ దంపతులు కంకణాలు విప్పకముందే ఒక సభ్యుడు పరుగెత్తి సమావేశంలో పాల్గొన్నాడు. హాస్పిటల్ చికిత్స పొందుతూ, నడువలేనిస్థితిలో ఒకసభ్యుడు అంబులెన్సులోవచ్చి ఓటువేసి పోయాడు. ఇంకోసభ్యుడు తిథి వార నక్షత్రాలు రాహుకాలాలు చూచుకొని ఆలస్యంగా బయలుదేరి వాయువేగ మనోవేగాల్తో పరుగిస్తూ, దారిలో కారు చెడగొట్టుకొని, ఆలస్యంగా చేరి వాగ్వివాదానికి అస్కారం కల్గించాడు.



కరవమంటే కప్పకు కోపం–
విడవమంటే పాముకు కోపం–
పాపం కలెక్టరేమిచేస్తారు?

అగ్నిపరీక్షకు నిలబడ్డ ఛేర్మెన్ వర్గీయులు అబిందరగా, ప్రమత్తంగా వుండినారు; రాష్ట్రోపేటో తేల్చుకోడానికి సిద్ధపడివచ్చిన ఆనంవారి వర్గీయులు కట్టుగా వుండినారు. సమావేశానికి హాజరు కాలేకపోయిన ముగ్గురిలో కనీసం ఇద్దరు ఆనం వర్గీయులు; వారు వచ్చివుంటే ఫలితం వేరుగావుండేది. అందువల్లే చంద్రశేఖరరెడ్డి ప్రస్తుతానికి గండం తప్పించుకున్నా తనవలని వస్తున్నది. అయితే గైర్‌హాజరైన ఇరువురిలో ఒకరు ఒకపక్షం వహించడం ఇష్టంలేక ఉద్దేశ్యపూర్వకంగా ముఖం తప్పించాడని ఒక వదంతి. నిజం దేముడెరుగు!

పార్టీల పరంగా చూస్తే జనసంఘీయులు ఆనంవారి వర్గాన్ని అక్షరాలా అనుసరించారు; స్వతంత్రపార్టీలో ముగ్గురూ రెండుగా చీలిపోయారు (వారికి వ్యక్తి స్వాతంత్ర్యం ఎక్కువగదా!); కమ్యూనిస్టులు గట్టిగా ఛేర్మెన్‌ను సమర్థించారు. స్వతంత్ర, కమ్యూనిస్టు సభ్యుల వైఖరి ముందునుండీ తెలిసిందే. కాని జనసంఘ సభ్యులు తమపక్షం వహిస్తారని ఛేర్మెన్ వర్గీయులు గంపెడాశతో వుండినట్లుంది. ముందురోజు, లేక రెండురోజుల ముందో కూడా ఒక జనసంఘీయుడు తమకు మాట ఇచ్చాడని ఛేర్మెన్ వర్గంవారిమాట. వీరు ఎంత అమాయకులో, ఆలోచనలేనివారో వీరి ఈ ఆశ చూస్తేనే తెలుస్తుంది. నిన్నగాక మొన్న జిల్లాలో తమ పార్టీకి టిక్కట్ పెట్టిన వారిని, ఒక శాసనసభ స్థానాన్ని బహూకరించి గౌరవాన్ని కాపాడిన వారిని కాదని, జనసంఘంవారు తమను బలపరుస్తారని వీరు ఎట్లా ఆశించారో ఆశ్చర్యం. జనసంఘీయులు నిజాయితీగానే వ్యవహరించారని మేమంటాం. మొన్న జనరల్ ఎన్నికలలో సహాయపడడమే గాకుండ, రేపు మున్సిపల్ ఎన్నికలలోకూడా ఆనంవారి వర్గం అన్నదాత వారి వర్గానికి ఏదో ఆశ చూపిందనికూడా ఒక పుకారు. ఈ పుకారుకూడా ఛేర్మెన్ వర్గానికి తెలియకుండా పోయినట్లులేదు. ఇది తెలిసికూడా వారి ఓట్లకు ఆశపడడం అమాయకత్వం గాక మరేమవుతుంది?

వివిధ స్థాయి సంఘాలకు ఎన్నికైన సభ్యులపేర్లు యిచ్చి, తర్వాత ఆ ఎన్నికల విశేషాలు నివేదిస్తాము. 1,3,4,5 సంఘాలకుపోటీలేదు, ఏకొక సభ్యుడు వంతున ఎన్నికైనారు. 2, 7 సంఘాలకు పోటీ జరిగింది. జి. ప. సభ్యులు కానివారి నుండి 2,3 స్థాయిసంఘాలకు జరిగిన కోఆప్షన్‌కూడా పోటీతోనే జరిగింది. ఇందులో 2 వ సంఘం కోఆప్షన్‌కు ఇరువురికి ఓట్లు సమానంగా రాగా లాటరీ వేయబడింది – ఆ అదృష్టం ఆనంవారికే వరించింది. 3 వ సంఘం కో ఆప్షన్ పోటీ ఛేర్మెన్ వర్గానికి అనుకూలమైంది. ఆయా వివిధ సంఘాలు, ఎన్నికైన సభ్యులు:–

1 వ సంఘం: ధనెంకుల నరసింహం, పాదిరేటి వెంకటస్వామిరెడ్డి.

2 వ సంఘం: వేమారెడ్డి వెంకురెడ్డి, అన్నదాత మాధవరావు, గొట్టిపాటి సుబ్బులనాయుడు. ఈసంఘ కోఆప్షన్‌లో శ్రీ చింతల సుందరరాజాశెట్టి లాటరీలో ఎన్నికైనాడు. వీరు ఆనంవారి అభ్యర్థి అట.

—కొరవ 6 వ పేజీలో



గట్టిగా నిలబడినారు–
గండం తప్పించుకున్నారు–

శ్రీ చెర్లో లక్ష్మీనారాయణరెడ్డి మెమోరియల్
జిల్లా టోర్నమెంట్సు
గొట్లపాళెం (కోవూరు తాలూకా)

నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా గొట్లపాళెంలో కీర్తిశేషులు చెర్లో లక్ష్మీనారాయణరెడ్డి జ్ఞాపకార్థం జూన్ 21, 22, 23 తేదులలో ఆటలపోటీలు నిర్వహింపబడును. ఇందులో జిల్లాలోని టీములన్నీ పాల్గొనవచ్చును. పోటీల వివరం–

గేమ్సు: చెడుగుడు, వాలిబాల్
స్పోర్ట్సు: పోల్ వాల్ట్, లాంగ్ జంప్, హై జంప్, షాట్‌పుట్, డిస్కస్, 200 మీటర్ల డాష్.

ఇందులో పాల్గొనదలచినవారు 17–6–67 తేదిలోగా తమ తమ టీములపేర్లు; అందులో పాల్గొనువారి పేర్లు ఈ దిగువ అడ్రసుకు తెలియబరచవలెను. ఇందులో గెలుపొందినవారికి రజిత పాత్రలు బహూకరించబడును.

పోటీలలో పాల్గొనువారికి భోజనవసతులు ఉచితంగా ఏర్పాటుచేయబడును.

చెర్లో రాధాకృష్ణారెడ్డి,
గొట్లపాళెం, పెదపుత్తేడు పోస్టు.

FOR MICA MINERS
Two furlong length of Truck line with four almost new 27 cft. tipping wagons available for immediate delivery.
Contact: Advt Box No. 161,
Zamin Ryot – Nellore.

